## ఆదరించండి... అభివృద్ధి చేస్తా



గుర్రాలతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, ఎంపీపీ తుల శ్రీనివాస్

సొనాల, నవంబర్ 4 : తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ కోరారు. శనివారం సొనాల మండలంలోని గుర్రాలతండా, గుట్టపక్కతండా గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, జడ్పీటీసీ సంధ్యారాణి, బోథ్, గుర్రాలతండా సర్పంచ్ సకారం, గుట్టపక్కతండా సర్పంచ్ సరితతో కలిసి ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన జాదవ్ అనిల్‌కు మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ లేక పంటలు ఎండిపోయేవని, తెలంగాణ వచ్చాకే పంటలకు 24గంటల ఉచిత కరెంట్ అందుతున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, ఎంపీటీసీలు మహేందర్, జమున-రాజేశ్వర్, రోహిదాస్, గులాబ్‌సింగ్, గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, నరేందర్, బీఆర్ఎస్ యువ నాయకులు అభిలాష్, హరీశ్, సుధీర్ రెడ్డి, సుగుణాకర్, గణేశ్, రాజు, కన్నా, దినేశ్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జడ్జి బీ హుస్సేన్

బోథ్, నవంబర్ 4: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, బోథ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బీ హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని ధన్నూర్ (కే) గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల చట్టం, మోటర్ వెహికల్ చట్టం, బాల్యవివాహాలు, విద్యాహక్కు, ఉచిత న్యాయసేవా చట్టాల గురించి వివరించారు. న్యాయం కోసం నేరుగా కోర్టులను ఆశ్రయించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి, కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్‌కుమార్, సర్పంచ్ శిరీష్, స్రవంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణులకు అవగాహన

ఇచ్చోడ, నవంబర్ 4: మండలంలోని దుబార్‌పేట్ గ్రామాన్ని యూపీఐ సేషన్ సందర్శనలో భాగంగా శనివారం పీహెచ్‌సీ సిబ్బంది సందర్శించారు. గర్భిణులు, బాలింతలు, పీఎన్‌సీ నవజాత శిశువులకు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ పిల్లలు వెచ్చగా ఉండేటట్లు చూసుకోవాలని, తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యకరమని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఏ రాథోడ్ కైలాస్, సుధారాణి, పద్మ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సమావేశం వాయిదా

భీంపూర్, నవంబర్ 4 : భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సమావేశానికి సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సమావేశం తిరిగి ఎపుడు నిర్వహించేది తెలియజేస్తామని పేర్కొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4: బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ యశోద అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అనుకుంట గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయంలో మహిళా సాధికారత టీం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలు, సైబర్ క్రైం, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, కోటేశ్వర్, నిఖిలేశ్వర్, ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి కరాటే ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోజిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 5న జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల, బాలికల కరాటే ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీహెచ్ కాంతారావ్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన బాలబాలికలు సంబంధిత వయసు ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్‌తో ఉదయం 10 గంటలకు పోటీల ఆర్గనైజర్ దత్తుకు స్టేడియంలో రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు.



బజార్‌హత్నూర్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భీంపూర్ : కరణ్‌వాడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గ్రామగ్రామాన బీఆర్ఎస్ ప్రచారం

- కారు గుర్తుకు ఓటు వేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థన
- పెద్దసంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



తాంసి : పొన్నారిలో పూరీలు వేస్తు ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి, నాయకులు

భీంపూర్, నవంబర్ 4 : భీంపూర్ మండలం కరణ్‌వాడి, భగవాన్‌పురా గ్రామాలల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే భీంపూర్ అంగడిలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న , నాయకులు నరేందర్‌యాదవ్, సంతోష్, గోప మహేందర్‌యాదవ్, ధరమ్ సింగ్, షేక్ అఫ్రోజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

తాంసి, నవంబర్ 4 : అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలు ఇస్తోందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సోదరుడు ధన్‌రాజ్ విమర్శించారు. శనివారం పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యపడిందన్నారు. బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్‌లు సదానందం, వెంకన్న, అండె అశోక్, అలాలి జ్యోతీనర్సింగ్, బీఆర్ఎస్ డీలర్ రమేశ్, చంద్రన్న, లింగారెడ్డి, మహేందర్, వెంకటరమణ, కాంత్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్, రజినీకాంత్ రెడ్డి, గంగన్న, విలాస్, ఆనంద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

బజార్‌హత్నూర్, నవంబర్ 4 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మద్దతుగా మండల కేంద్రంలోని గాంధీనగర్, పూలాజీ బాబా, భీమన్నకాలనీల్లో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చట్ల గజ్జయ్య, రమణ, ప్రశాంత్ మహారాజ్, తాండ్ర శ్రీనివాస్, నారడి మల్లేశ్, భోజన్న, సాయన్న, గంగయ్య, రాములు, పాండురంగ్, శేఖర్, సురేశ్, జాంసింగ్, జ్ఞానేశ్వర్, యువకులు పాల్గొన్నారు.

### సొనాలలో..

సొనాల, నవంబర్ 4 : సొనాలలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సదానందం, నాయకులు శంకర్, శ్రీధర్ రెడ్డి, సంతోష్, జీవన్, పోతన్న, రమణ, రవి పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే విజయానికి మెట్లు

ఇచ్చోడ, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోరిగాం, కామగిరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అనిల్ జాదవ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, సాబీర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వై రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్, హరన్ సుభాష్ పాటిల్, గిత్తే నంద కిశోర్, ఎంపీటీసీ వెంకటేశ్, కలీం, నరాల శ్రీనివాస్, గోనె లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేరడిగొండ మండలంలో..

నేరడిగొండ, నవంబర్ 4 : మండలంలోని కొర్టికల్, లింగట్ల, ఆరెపల్లి గ్రామాల్లో ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎలేటి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ విశాల్‌కుమార్, నాయకులు గాదె శంకర్, శ్రీనివాస్ రెడ్డి, జాదవ్ వసంత్‌రావ్, జాదవ్ గణేశ్, కరణ్‌సింగ్, శ్రీకాంత్, కొయ్యాడి గంగయ్య, మదన్ సింగ్, అడెల్లు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



సొనాలలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇచ్చోడ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేరడిగొండ : కొర్టికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు